INDIA NEWS COMMUNICATIONS

| PUBLICATION | EDITION | DATE |
|---|---|---|
| Sakshi | Hyderabad | 16/04/2017 |

బిజినెస్

# విపణిలోకి కామధేను

# ఎన్ఎక్స్‌టీ ఉక్కు కడ్డీలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: నిర్మాణ రంగ సామగ్రిని ఉత్పత్తి చేసే కామధేను గ్రూప్ విపణిలోకి కొత్తగా ఎన్ఎక్స్‌టీ ఉక్కు కడ్డీలను ప్రవేశపెట్టింది. సాధారణ ఉక్కు కడ్డీలతో పోలిస్తే ఇది రెండున్నర రెట్లు బలమైందని సంస్థ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ శనివారమిక్కడ విలేకరులతో చెప్పారు. ఎన్ఎక్స్‌టీ ఉక్కు టన్ను ధర రూ.45 వేలుగా ఉంటుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.8 వేల కోట్ల టర్నోవర్‌కు చేరుకున్నామని, ఇందులో 5–6 శాతం వాటా తెలంగాణదేనన్నారు. ఈ ఏడాది దేశంలో గృహ, వాణిజ్య నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతుండటంతో తమ టర్నోవర్ 50 శాతం వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. దేశంలో సొంతంగా, ఫ్రాంచైజీ రూపంలో మొత్తం 60 ప్లాంట్లున్నాయని, ఇందులో 5 యూనిట్లు తెలంగాణలో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా ప్లాంట్ల వార్షిక సామర్థ్యం 45 లక్షల టన్నులని తెలిపారు.